# DISTRICT LEVEL SEMINAR ON SOLID WASTE MANAGEMENT (17.02.2020)

A district-level seminar on solid waste management was held on February 17, 2020, at Sri VSSC Government Degree College with Dr. Sainath, a professor of biotechnology at VS University Nellore, as the keynote speaker. Through seminars and lectures, staff members and students at the institute are educated on good waste management techniques. 91 students, 22 faculty members, and the college's principal, Smt. P. Umamaheswari, took part in this programme.







## డిగ్రీ కాలేజీలో సెమినార్

సూళ్లూరుపేట: పట్టణంలోని వీఎస్ఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ, జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'ఘన వ్యర్థాలు – నిర్వహణ' అనే అంశంపై జిల్లాస్థాయి సెమినార్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఎస్‌యూ బయో టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సాయినాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం మనిషి జీవితం ప్లాస్టిక్‌తో ముడిపోయిందన్నారు. ఘన వ్యర్థాలను పూర్తిస్థాయిలో తగ్గించుకుంటేనే రాబోయే తరాలకు మంచి భవిష్యత్‌ను ఇవ్వగలమని చెప్పారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఇంకా డీఆర్సీ కో–ఆర్డినేటర్ వై.మంజునాథ్‌రెడ్డి, సెక్రటరీ డాక్టర్ కె.శివప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.ఉమామహేశ్వరి, అధ్యాపకులు ఎస్కే నూరుల్లా, రాజశేఖర్, సతీష్, గణేష్, లక్ష్మి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




సెమినార్ నిర్వహిస్తున్న దృశ్యం


సాక్షి
Tue, 18 February 2020
https://epaper.sakshi.com/c/49114827

ఈనాడు
epaper.eenadu.net

# ఘన వ్యర్థాలను శాశ్వతంగా నిర్మూలించాలి

**సూళ్లూరుపేట, న్యూస్‌టుడే :** ఘన వ్యర్థాలు ఎలా తయారవుతున్నాయి.. దీనికి కారకులెవరు, వీటి నిర్మూలనకు ఎవరు స్పందించాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.బి.సాయిబాబా ప్రశ్నించారు. సూళ్లూరుపేటలోని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బోటనీ, జువాలజీ శాఖల ఆధ్వర్యాన 'ఘన వ్యర్థాలు.. నిర్వహణ' అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఘన వ్యర్థాలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయని, వాటిని ఎలా నిర్మూలించి, తిరిగి ఉపయోగించాలనే విషయాలను వివరించారు. ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో రాబోయే కాలంలో నీరు కలుషితమై అనేక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు. ఇంట్లో వెలువడే ఘన వ్యర్థాలను తగ్గించాలని సూచించారు. డీఆర్సీ సెక్రటరీ డాక్టర్ శివరామప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వెలువడే ఘన వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్మూలించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు మాట్లాడారు.



విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి

Date : 18/02/2020 EditionName : ANDHRA PRADESH ( NELLORE, SULLURUPETA ) PageNo : 01

PRINCIPAL
Sri VSSC Govt. Degree College
SULLURPET - 524121,
Tirupathi Dt, (AP)